# రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**ఘనంగా 179వ వర్ధంతి వేడుకలు**

**జనోదయ : శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22:**



మియాపూర్‌లోని రెడ్డి కాలనీలో భారత దేశ ప్రప్రథమ స్వాతంత్ర సమరయోధుడు, రాయలసీమ ఉగ్రసింహం, రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్‌సిడిఎస్) ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అపార దేశభక్తి, అచంచల ధైర్య సాహసం, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగించిన వీరోచిత పోరాటాన్ని స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించి ఉరికొమ్ములకు వేలాడిన మహావీరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. రేనాటి నేలను ప్రకాశింపజేసిన సూర్యుడిగా ఆయన త్యాగగాథ తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సామాజిక సేవ మార్గంలో ముందుకు సాగాలని, ఆయన చూపిన త్యాగస్ఫూర్తి, వీరత్వం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి (జాతీయ అధ్యక్షుడు, ఆర్‌సిడిఎస్), లెక్కల మణికంఠ రెడ్డి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), కె.బాల్ రెడ్డి (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు), గోపరాజు శ్రీనివాసరావు (మియాపూర్ నాయకుడు), రోజా, బూసుపల్లి పెంచల్ రెడ్డి (తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ముఖ్య సలహాదారు, ఆర్‌సిడిఎస్), లక్ష్మారెడ్డి, మర్రి రెడ్డి, రమణ రెడ్డి, బుగ్గ రెడ్డి, జంగా రవీంద్ర రెడ్డి, కేబీఆర్ ట్యూషన్ సెంటర్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల హక్కుల సాధనకై

# ఐక్య పోరాటాలు

**హమాలీ సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు గోమాస ప్రకాష్**



**జనోదయ : మందమర్రి ఫిబ్రవరి 22:**

హమాలీ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని సిఐటియు అనుబంధ హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు గుమాస ప్రకాష్ స్పష్టం చేశారు. మండలంలోని సారంగపల్లిలో ఆదివారం శెట్టి శంకరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా లో ఉన్న అన్ని రకాల హమాలీ కార్మికుల రక్షణకై సమగ్ర చట్టం చేయాలని, ప్రమాద బీమా, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గోమాస ప్రకాష్, అధ్యక్షులుగా శెట్టి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా గోలెం మల్లేష్, కోశాధికారిగా పెద్దపెల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా వై రవీందర్, సహాయ కార్యదర్శిగా పెంట రమేష్, కమిటీ సభ్యులుగా పెద్దపల్లి ఓదెలు ,మామిడాల వెంకటేష్‌లు ఎన్నికయ్యారు.

## అంగరంగ వైభవంగా

# లర్నర్స్ ల్యాండ్ పాఠశాలల 'వార్షికోత్సవ వేడుకలు'

**-ముఖ్య అతిథిలుగా వరంగల్ జిల్లా విద్యాధికారి (డిఈఓ) బి. రంగయ్య నాయుడు**

**-వరంగల్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎంఏ షుకూర్**

**-ప్రేక్షకులను ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: జనోదయ**



గ్రేటర్ వరంగల్ కాశిబుగ్గలోని లెర్నర్స్ ల్యాండ్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు వివేకానంద కాలేజ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యా సంస్థల అధినేత తాళ్ల మల్లేశం, ఝాన్సీ డైరెక్టర్లు తాళ్ల వంశీ-చైతన్య మరియు తాళ్ల వరుణ్-వైష్ణవిల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ముఖ్య అతిథిలుగా వరంగల్ జిల్లా విద్యాధికారి (డిఈఓ) బి రంగయ్య నాయుడు, వరంగల్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎంఏ షుకూర్, విశిష్ట అతిథిగా (ఇండియన్ ఐడల్ ) సింగర్ కీర్తి, మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు, ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రెండు నెలల పసిబిడ్డని చంపినవారిపై

# హత్య కేసు నమోదు చేయాలి

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**



**జనోదయ, హనుమకొండ :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో గత మూడు రోజుల క్రితం చాకలి సామాజిక వర్గానికి చెందిన ఐన గణేష్, చంద్రకళ,మౌనికలు కలిసి ఆడపిల్ల పుట్టిందని గ్రామంలోని గుడిలోకి దేవుని ఆశీర్వాదం కోసం ప్రవేశించిన కారణంగా వంద రూపాయల టికెట్ ఉందా అంటూ కుమ్మెర గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, అతని అనుచరులు సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డిలు కలిసి చాకలి కుటుంబంపై ఏకపక్షంగా దాడిచేసి కుల దురంహంకారంతో నాన బూతులు తిడుతూ, అతి కిరాతకంగా కాళ్ళతో రెండు నెలల పసిబిడ్డను చంపిన తన్ని చంపిన రెడ్లను వెంటనే అరెస్టు చేసి, హత్య కేసు నమోదు చేయాలని,చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని,జిల్లా కలెక్టర్,పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

## వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు శిక్షణ

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్**



**జనోదయ , మందమర్రి ఫిబ్రవరి 22:**

పట్టణం లోని మోడల్ స్కూల్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై లీడ్ ఇండియా ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సోమ వారం సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు పిఎం శ్రీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ తెలిపారు. ఈ మోటివేషన్ స్పీకర్ తాదూరి శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, పరీక్షల పైన భయం ఎలా తొలగించుకోవాలి, జూన్ నుండి మార్చి వరకు చదివింది విన్నది పరీక్షల్లో ఎలా వ్రాయాలి తదితర అంశాల పైన మూడు గంటల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

జనోదయ

